


# కరపత్రం


SINCE 2014

ఆదివారం జూలై 26, 2026 | సంపుటి : 2 | సంచిక : 284 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4

# కాక్రోచ్ ఉద్యమాన్ని హైజాక్ చేసే యత్నాలు?

## కేంద్రమంత్రి పదవికి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా




- నీట్ ఆందోళనతో దిగివచ్చిన ప్రధాన్
- దేశ వ్యతిరేక శక్తులకు అవకాశం ఇవ్వరాదనే నిర్ణయం

**న్యూఢిల్లీ,జూలై25 :**
నీట్ పేపర్ లీక్ వ్యవహారంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారు. శనివారం ఆయన తన రాజీనామా లేఖను ప్రధాని నరేంద్రమోడీకి పంపారు. యువత, కాక్రోచ్ జనతా పార్టీ(సీజేపీ) నిరసనలకు కేంద్ర మంత్రి దిగొచ్చారు. ఈ విషయాన్ని ఆయన ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. తన రాజీనామా లేఖలో ఆయన మాట్లాడుతూ.. గత నాలు దశాబ్దాలుగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యా సంస్కరణలోకి పనిచేస్తున్నామని తెలిపారు. దేశ యువత ఆకాంక్షలను నెరవేర్చడంతో తన నైతిక బాధ్యతగా భావించినట్లు లేఖలో పేర్కొన్నారు. 2026 మే 3న నిర్వహించిన నీట్ పరీక్షలో అవకతవకలు వెలుగులోకి రావడంతో కేంద్ర ప్రభుత్వం వెంటనే సీబీఐ విచారణకు ఆదేశించిందని గుర్తు చేశారు. పరీక్షను రద్దు చేసి, మళ్లీ నిర్వహించడంతో పాటు వచ్చే ఏడాది నుంచి కంప్యూటర్ ఆధారిత పరీక్ష విధానంలో నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. 20 లక్షల మందికి పైగా విద్యార్థుల కోసం తిరిగి పరీక్ష విజయవంతంగా నిర్వహించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో జూన్ 21నపరీక్ష విజయవంతంగా పూర్తయిందని అన్నారు. తాను మొదటి రోజు నుంచే బాధ్యత తీసుకున్నాని, ఎగ్జామ్ మాఫియా వల్ల ప్రతిభావంతులైన విద్యార్థులు నష్టపోకుండా కృషి చేశానని పేర్కొన్నారు.

2లో..

- నీట్ ఆందోళనతో దిగివచ్చిన ప్రధాన్
- దేశ వ్యతిరేక శక్తులకు అవకాశం ఇవ్వరాదనే నిర్ణయం
- జంతర్ మంతర్‌లో ఉద్ధృత నిరసనలు
- విద్యార్థుల భవిష్యత్తు... యువత శక్తికి అధికారుల ఒత్తిడివద్దే!



## చట్టసభల వయోపరిమితి

# 21 ఏళ్లకు తగ్గించాలి

- అప్పుడే యువతకు రాజకీయ అవకాశాలు వస్తాయి
- తెలంగాణ అసెంబ్లీలో ఈ మేరకు తీర్మానం చేస్తాం
- కాంగ్రెస్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొన్న సిఎం రేవంత్

**హైదరాబాద్,జూలై25 :**
చట్టసభలకు పోటీ చేసే వయసును 21 ఏళ్లకు తగ్గించాలని సీఎం రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు తెలంగాణ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపుతామన్నారు. యువత రాజకీయాల్లోకి రావాలని, అప్పుడే నీతిమంతమైన రాజకీయాలు సాగుతాయని అన్నారు. దేశంలో అధికారంలో వారు భాగస్వాములు కావాల్సి ఉందన్నారు. నీట్ పశ్నపత్రాల లీకేజీకి వ్యతిరేకంగా దిల్లీలో ఆందోళన చేపట్టిన విద్యార్థులపై జరిగిన దాడిని నిరసిస్తూ హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్డులో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ నేతృత్వంలో పీపుల్స్ ప్లాజా నుంచి ఇందిరాగాంధీ విగ్రహం వరకు ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. కొన్ని దేశాల్లో అమల్లో ఉన్న విధంగా భారత్‌లోనూ 21 ఏళ్లకే ఎంపీలు, ఎమ్మెల్యేలుగా పోటీ చేసే అవకాశం రావాలన్నారు. రాహుల్ ప్రధాని అయితే.. చట్ట సభలకు పోటీ చేసే వయసు 21 ఏళ్లకు తగ్గుతుందన్నారు. దేశంలో 30శాతం ఉన్న యువత చట్టసభలకు వెళ్లాలని ఆకాంక్షించారు. విద్యార్థుల పోరాటం ఫలితంగానే కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

మిగతాద్ది 2 లో



# మోదీ మొండి వైఖరికి దక్కిన ఓటమి

కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే

**న్యూఢిల్లీ,జులై 25 :**
ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేశారు. దీనిపై తాజాగా కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే స్పందించారు. దేశంలోని విద్యార్థుల గొంతుక ఎట్టకేలకు అహంకారపూరిత ప్రభుత్వ గడపను తాకిందని ఖర్గే వ్యాఖ్యానించారు.

2 లో



# విద్యార్థులే నిజమైన దేశభక్తులు

- ఉద్యమించిన విద్యార్థులకు హ్యాట్సాఫ్
- రాహుల్, ప్రియాంకల హర్షం

**న్యూఢిల్లీ,జులై 25:**
కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ స్పందించారు. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా ఉద్యమించిన విద్యార్థులకు హ్యాట్సాఫ్ చెబుతూ, వారే నిజమైన దేశభక్తులని కొనియాడారు.

## విద్యార్థుల పోరాటానికి

# తలొగ్గిన మోడీ

- » కేంద్రం దిగిరాక తప్పని పరిస్థితి
- » మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం
- » కేంద్రం తీరుపై మండిపడ్డ కాంగ్రెస్ నేతలు



2 లో

**హైదరాబాద్,జులై 25 :**
కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యార్థుల సుదీర్ఘ ఉద్యమానికి దక్కిన విజయమని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. విద్యార్థుల డిమాండ్లపై కేంద్రం దిగివచ్చిందని, ఈ పరిణామం ప్రభుత్వాలకు ఒక కనువిప్పుగా మారాలన్నారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యార్థుల ఉద్యమానికి దక్కిన విజయమని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. విద్యార్థుల హక్కులు, వారి భవిష్యత్తు కోసం దేశవ్యాప్తంగా వ్యక్తమైన ఆందోళనల ఫలితంగానే కేంద్ర ప్రభుత్వం వెనక్కి తగ్గాల్సి వచ్చిందని ఆయన అన్నారు.

# ఎల్‌నినోతో రైతులకు అండగా నిలవండి

- » డ్రిప్ ఇరిగేషన్‌కు ప్రోత్సహించండి
- » మైక్రో ఇరిగేషన్ కంపెనీలకు మంత్రి తుమ్మల సూచన



2 లో

**హైదరాబాద్,జూలై25 :**
ఎల్-నినో సమయంలో రైతులకు అండగా నిలవాలని మైక్రో ఇరిగేషన్ కంపెనీలకు మంత్రి తుమ్మల పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎల్-నినో సవాళ్లకు డ్రిప్, తుంపర సేద్యమే పరిష్కార మార్గమని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ సచివాలయంలో మైక్రో ఇరిగేషన్ కంపెనీలతో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమావేశమయ్యారు. డ్రిప్ వ్యవస్థల ఏర్పాటును వేగవంతం చేయాలని ఆ కంపెనీలకు మంత్రి సూచించారు. పెండింగ్‌లో ఉన్న డ్రిప్ పనులకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. బీఎంఎస్, బీఓక్యూలను పూర్తి చేసి వెంటనే అనుమతుల కోసం పంపాలని ఆదేశించారు. క్షేత్రస్థాయి పరిశీలన, పరిపాలనా అనుమతుల్లో జాప్యానికి తావివ్వొద్దని మంత్రి తుమ్మల సూచించారు.



2లో..

## రియల్ ఎస్టేట్ రంగంపై

# గోబెల్స్ ప్రచారం నమ్మొద్దు

- రెండున్నర ఏళ్లలో దాదాపు 40 శాతం రియల్ వృద్ధి
- త్వరలో మూసీ సుందరీకరణకు టెండర్లు
- రియల్ ఎస్టేట్‌తో పాటు పేదల ఇళ్ల నిర్మాణానికి ప్రాధాన్యత
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ , సమాచార శాఖ మంత్రి పొంగులేటి





**హైదరాబాద్,జులై 25 :**
రాష్ట్రంలో ముఖ్యంగా హైదరాబాద్ లో రియల్ ఎస్టేట్ రంగం కుదేలైందని కొంతమంది ఉద్దేశపూర్వకంగా గోబెల్స్ ప్రచారం సాగిస్తున్నారని దీనిలో ఏమాత్రం నిజం లేదని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ , సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ఈ విషయంలో స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ శాఖ మంత్రిగా స్పష్టమైన ఆధారాలు, వివరాలు ఉన్నాయని అందువలన అటువంటి ప్రచారాలను నమ్మాల్సిన అవసరం లేదని అన్నారు. శనివారం నాడు నగరంలో జరిగిన ఒక కార్యక్రమంలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ గత రెండున్నర సంవత్సరాల ప్రజా ప్రభుత్వ పాలనలో సుమారు 15 నుంచి 20 శాతం రియల్ ఎస్టేట్ అభివృద్ధి జరిగిందని , 40 శాతం వరకు ఎ÷-లాట్ల విక్రయాలు వృద్ధిచెందాయని అన్నారు. గడచిన పదేళ్లతో పోలిస్తే ఈ రెండున్నర ఏళ్లలో రెసిడెన్షియల్ మార్కెట్ విశేషంగా పెరిగిందని, దీనికి సంబంధించి తమ స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ శాఖలో పెరిగిన రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ల సంఖ్యనే నిదర్శనమన్నారు.

# ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా దేశ యువశక్తి విజయం

» బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి

**నిజామాబాద్,జూలై25 :**
కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా దేశ యువత మొక్కవోని పోరాట పటిమతో సాధించిన ప్రజాస్వామ్య విజయమని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా విద్యార్థులు, యువత రాజకీయాలకు అతీతంగా తమ భవిష్యత్తు కోసం, విద్యా వ్యవస్థలో పారదర్శకత కోసం చేపట్టిన ఉద్యమం చివరకు ఫలితాన్ని ఇచ్చిందన్నారు.

2లో..



# కోమటిరెడ్డి నాకు టిక్కెట్ ఇవ్వడమెంటి

- కాంగ్రెస్‌లో అధిష్టానమే టిక్కెట్ ఇస్తుంది
- రాజగోపాల్‌రెడ్డికి మందల సామేల్ కౌంటర్



**సూర్యాపేట,జూలై25 :**
తుంగతుర్తిలో తప్పుడు వ్యక్తిని తీసుకొచ్చి టికెట్ ఇప్పించానంటూ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్‌గోపాల్ రెడ్డి చేసి వ్యాఖ్యలపై ఎమ్మెల్యే మందుల సామెల్ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్‌గోపాల్.. పార్టీ మారి కాంగ్రెస్‌లోకి వచ్చారని.. ఆయన కంటే ముందు తానే కాంగ్రెస్‌లోకి వచ్చినట్లు చెప్పారు. కాంగ్రెస్ పార్టీలో టికెట్ ఇచ్చేది అధిష్ఠానం మాత్రమే అని చెప్పుకొచ్చారు. 'నాకు రెడ్లు ఓటేశారు, రాజ్‌గోపాల్ రెడ్డికి మాదిగలు ఓటేశారు. రెడ్లు, దళితులతోనే రాజ్యం నడవదు. నాకు టిక్కెట్ ఇచ్చింది ఏఐసీసీ. రాజగోపాల్ రెడ్డి కాదు. నా నియోజకవర్గానికి వచ్చి రోడ్డును పరిశీలించిన కోమటిరెడ్డి.. నాతో ఒక్కమాట కూడా చెప్పలేదు. మునుగోడులో నా క్యాడర్ కూడా ఉంది. మునుగోడులో రాజ్‌గోపాల్‌ను గెలిపించినందుకు నా క్యాడర్ బాధపడుతోంది' అని ఎమ్మెల్యే మందుల సామెల్ వ్యాఖ్యానించారు.

# విద్యార్థుల పోరాటానికి తలొగ్గిన మోడీ

మొదటిపేజీ తరువాయి

విద్యార్థుల ఆవేదనను పట్టించుకోకుండా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించిన తీరు తీవ్ర విమర్శలకు గురైందని, చివరకు ప్రజల ఒత్తిడి ముందు తలవంచక తప్పలేదని వ్యాఖ్యానించారు. ఇది కేవలం ఒక మంత్రి రాజీనామా మాత్రమే కాదని, ప్రజల గొంతుకకు లభించిన గౌరవమని పొన్నం ప్రభాకర్ అభిప్రాయపడ్డారు. ప్రజా సమస్యలను నిర్లక్ష్యం చేస్తే ఎంతటి ప్రభుత్వమైనా మూల్యం చెల్లించుకోక తప్పదని పేర్కొన్నారు. ఈ రోజు దిగివచ్చిన ప్రభుత్వం రేపు గద్దె దిగక తప్పదని కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. విద్యార్థుల ఆకాంక్షలను విస్మరించిన ప్రభుత్వాలకు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు.

కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యార్థుల ఉద్యమానికి, కాంగ్రెస్ పార్టీతో పాటు బీజేపీయేతర రాజకీయ పక్షాల పోరాటానికి దక్కిన విజయమని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. విద్యార్థుల భవిష్యత్‌కు సంబంధించిన అంశాల్లో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయని, వాటి ఫలితంగానే ఈ పరిస్థితి వచ్చిందన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజల గొంతుకను ప్రభుత్వం గౌరవించక తప్పదని, విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం కాంగ్రెస్ పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ తన పదవి కాపాడుకోవడానికే కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో రాజీనామా చేయించారని ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ విమర్శించారు. నీట్ పరీక్ష లీక్ జరిగినప్పుడే కేంద్ర ప్రభుత్వం స్పందించి ఉంటే పరిస్థితి ఇంత వరకూ వచ్చేదే కాదన్నారు. మూడు నెలల పాటు ఎందుకు తాత్సారం చేశారని ప్రశ్నించిన ఆయన.. విద్యార్థులపై పెరిగిన ఒత్తిడి, నిరసనల కారణంగానే ఈ నిర్ణయం తీసుకున్నారని అన్నారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యార్థుల పోరాటానికి దక్కిన విజయమని పేర్కొన్నారు. యువత తమ దమ్ము ఏంటో నిరూపించారని, వారి పోరాట ఫలితంగానే కేంద్ర ప్రభుత్వం దిగివచ్చిందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. ఉద్యమంలో పాల్గొన్న యువతపై నమోదైన కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఆందోళనల నేపథ్యంలో ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలవాలని కోరారు. భవిష్యత్తులో పేపర్ లీకులు జరగకుండా కఠిన చర్యలు తీసుకుని విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా దేశ విద్యార్థులు, యువత పోరాటానికి దక్కిన విజయమని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ అన్నారు. ఈ పరిణామంతో బీజేపీ పతనం ప్రారంభమైందని వ్యాఖ్యానించారు. విద్యార్థుల సమస్యలపై కేంద్ర ప్రభుత్వం స్పందించాలని, నీట్ ప్రశ్నపత్రాల లీక్‌పై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. యువతకు న్యాయం జరిగే వరకు రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. విద్యార్థుల సమస్యలను అర్థం

చేసుకుని పరీక్షల నిర్వహణలో లోపాలను సరిదిద్దాలని కేంద్రాన్ని కోరారు. విద్యార్థుల డిమాండ్లకు కేంద్ర ప్రభుత్వం దిగివచ్చిందని ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యార్థుల సుదీర్ఘ పోరాటానికి దక్కిన విజయమని పేర్కొన్నారు. ఈ పరిణామం ప్రస్తుత ప్రభుత్వాలతో పాటు భవిష్యత్తులో వచ్చే ప్రభుత్వాలకు కూడా ఒక కనువిప్పుగా మారాలని అన్నారు. విద్యార్థుల సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ప్రభుత్వాలు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.

# రియల్ ఎస్టేట్ రంగంపై గోబెల్స్ ప్రచారం నమ్మొద్దు

మొదటిపేజీ తరువాయి

రియల్ ఎస్టేట్ పడిపోయిందని కొంతమంది పనిగట్టుకొని ఈ ప్రభుత్వంపై బురద చల్లేందుకు ఈ గోబెల్స్ ప్రచారం సాగిస్తున్నారని వాటిని పట్టించుకోవద్దని మంత్రి అన్నారు. 2004 నుంచి 2014 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో నాటి కాంగ్రెస్ ముఖ్యమంత్రుల చొరవ కారణంగానే హైదరాబాద్ ఒక రోల్ మోడల్‌గా రూపొందిందని, వారి దూరదృష్టి వల్లే ఓఆర్ఆర్, అంతర్జాతీయ విమానాశ్రయం, ఐటి సెక్టార్ తదితరాలు 360 డిగ్రీల కోణంలో అభివృద్ధి చెందాయని వివరించారు. అందువల్లే హైదరాబాద్ ఇప్పుడు దేశంలోనే గాక ప్రపంచంలోనే అందరి దృష్టిని ఆకర్షిస్తోందని, ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారితో కలసి దావోస్ వెళ్లినపుడు అక్కడ కూడా అధికశాతం పారిశ్రామిక వేత్తలు హైదరాబాద్ లో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపుతున్నారన్నారు. హైదరాబాద్ నగరం పెట్టుబడులకు గమ్యస్థానం అవుతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి దూరదృష్టితో ప్రణాళికా బద్ధంగా హైదరాబాద్ నగరాభివృద్ధికి చర్యలు చేపట్టారు. 7వేల కోట్లతో చేపడుతున్న మూసీ ప్రాజెక్ట్ సుందరీకరణ పట్టాలెక్కనుందని మంత్రి పొంగులేటి తెలిపారు. 28 కిలోమీటర్ల తొలి విడత అభివృద్ధికి వారం పది రోజుల్లో టెండర్లు పిలవబోతున్నామని చెప్పారు. అదేవిధంగా పాత బస్తీ తదితరాలను కలుపుతూ రెండవ విడతగా 76 కిలోమీటర్ల మేర 24వేల కోట్లరూపాయిల ఖర్చుతో మెట్రో విస్తరణ కార్యక్రమం ప్రారంభం కానుందని తెలిపారు. ఇవేగాక ట్రిబుల్ ఆర్ నుంచి ఓఆర్ఆర్ కలుపుతూ రేడియల్ రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధమవుతున్నాయని తెలిపారు.ప్రపంచంలోనే సుందరనగరమైన హైదరాబాద్ ను రియల్ ఎస్టేట్ రంగం పక్షాన కూడా మరింత అభివృద్ధి చెందడానికి రియల్ ఎస్టేట్ రంగ ప్రతినిధులు సహకారం అవసరమని, ప్రజలకు నమ్మకంగా, సకాలంలో ఎ÷–లాట్లను అందించి వారి అభిమానాన్ని చూరగొనాలని మంత్రి హితవు పలికారు. రాష్ట్రంలో భూముల భద్రత , భరోసా కల్పించేందుకు భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని , వీటిలో కొన్ని చిన్న చిన్నసమస్యలను సాఫ్ట్ వేర్ పరంగా 15–20 రోజుల్లో సరిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. కేవలం రియల్ ఎస్టేట్ రంగం కోసమే గాకుండా పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందించేందుకు క్యూర్ పరిధిలో తొలివిడతగా

లక్ష ఇందిరమ్మ ఇళ్లు అందించేందుకు నిర్ణయించామని, దీని తర్వాత దఫదఫాలు ఇళ్ల మంజూరు ఉంటుందని మంత్రి చెప్పారు. ప్రజలకు ఇళ్ల నిర్మాణానికి 2–3 లక్షల చదరపు అడుగుల స్థల సేకరణకు ప్రయత్నిస్తున్నామని చెబుతూ రియల్ ఎస్టేట్ రంగ ప్రతినిధుల కోరిక మేరకు ఫాస్ట్ ట్రాక్ సౌకర్యాన్ని కల్పించేందుకు ప్రయత్నిస్తామని మంత్రి పొంగులేటి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రఘురామ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా దేశ యువశక్తి విజయం

మొదటిపేజీ తరువాయి

పరీక్షల నిర్వహణలో జరిగిన అవకతవకలు, విద్యార్థుల భవిష్యత్తుపై నెలకొన్న అనిశ్చితికి వ్యతిరేకంగా యువత శాంతియుతంగా, ప్రజాస్వామ్యబద్ధంగా చేసిన పోరాటానికి కేంద్ర ప్రభుత్వం చివరకు స్పందించి దిగిరాక తప్పలేదన్నారు. ఉద్యమాన్ని అణచివేసేందుకు ప్రభుత్వం లాఠీచార్జీలు, భాష్పవాయు గోళాలు, నిర్బంధాలను ఆశ్రయించినప్పటికీ, దేశ యువత ఏమాత్రం వెనక్కి తగ్గకుండా అపారమైన ధైర్యంతో తమ ఉద్యమాన్ని కొనసాగించిందన్నారు. 'అధికారం ఎంత బలంగా కనిపించినా, చైతన్య వంతమైన యువత సంకల్పం ముందు తలవంచక తప్పదనే విషయాన్ని ఈ ఉద్యమం మరోసారి నిరూపించింది' అని అన్నారు. యువత ఐక్యపోరాటం ముందు ప్రభుత్వం దిగివచ్చే పరిస్థితి ఏర్పడిందని, ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా ఆ ప్రజాస్వామ్య పోరాటానికి లభించిన నైతిక విజయమని పేర్కొన్నారు. కానొక సందర్భం లో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నట్టు ?'దేశం కోసం అవసరం వచ్చినప్పుడు ఇండియా రియాక్ట్ అవుతుంది'? అనే మాటలను ఎమ్మెల్యే గుర్తు చేశారు. నేడు దేశ యువత అదే విషయాన్ని మరోసారి సాక్షాత్కరించిందన్నారు. 'యువత ప్రశ్నించడం ప్రారంభిస్తే అధికార వ్యవస్థలు జవాబుదారీతనం వహించక తప్పదు. ప్రజాస్వామ్యంలో ప్రజల గొంతుకే అంతిమ తీర్పు' అని అన్నారు. చదువుకున్న యువత కేవలం ఉద్యోగాల కోసం మాత్రమే కాదు... దేశ భవిష్యత్తు కోసం కూడా పోరాడుతుందని ఈ ఉద్యమం స్పష్టం చేసింది. జ్ఞానం, చైతన్యం, ఐక్యత కలిసొస్తే ఏ అహంకారమైనా కూలిపోవాల్సిందే' అని వేముల ప్రశాంత్ రెడ్డి పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తు, విద్యా వ్యవస్థ విశ్వసనీయత, పరీక్షల పారదర్శకత వంటి అంశాల్లో కేంద్ర ప్రభుత్వం సమగ్ర సంస్కరణలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. 'సమస్యలు మొదలైన వెంటనే బాధ్యతాయుతంగా స్పందించి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదు. విద్యార్థుల ఆవేదనను నిర్లక్ష్యం చేయడం వల్లే ఈ పరిణామాలు చోటుచేసుకున్నాయి' అని విమర్శించారు. ఇకపై దేశంలో ఏ విద్యార్థి కూడా పరీక్షల అవకతవకల కారణంగా నష్టపోకుండా కఠినమైన, పారదర్శకమైన పరీక్షల వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోరారు. 'ఇది ఒక వ్యక్తి రాజీనామాతో ముగిసే అంశం కాదు. దేశ విద్యా వ్యవస్థపై విద్యార్థుల్లో సంపూర్ణ విశ్వాసం నెలకొనే వరకు సంస్కరణలు కొనసాగాలి. అదే ఈ ఉద్యమం ఇచ్చిన అసలైన సందేశం' అని వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు.÷శ యువతకు ఈ విజయం ఆత్మవిశ్వాసాన్ని మరింత పెంచుతుందని, ప్రజాస్వామ్యబద్ధంగా, శాంతియుతంగా పోరాడితే మార్పు సాధ్యమేననే నమ్మకాన్ని ఈ ఉద్యమం దేశ ప్రజల్లో మరింత బలపరిచిందని ఆయన పేర్కొన్నారు

## ప్రజల ఆకాంక్షల మేరకు నడవడమే ప్రజాస్వామ్యం: బండి సంజయ్



హైదరాబాద్:
'పదవులు తాత్కాలికం, ప్రజల విశ్వాసమే అంతిమం' అని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. ప్రజల ఆకాంక్షల మేరకు నడవడమే ప్రజాస్వామ్యమని చెప్పారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై ఆయన స్పందించారు. తమకు పార్టీ కంటే.. దేశమే ప్రధానమన్నారు. " ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో ప్రజాస్వామ్యం అంటే.. ప్రజల గొంతు వినడం, వారి మాటను గౌరవించడం, అవసరమైతే బాధ్యత తీసుకునే ధైర్యాన్ని కలిగి ఉండటం. భాజపా దాన్నే పాటిస్తుంది. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా పార్టీ విలువలను ప్రతిబింబిస్తుంది. ఇన్నేళ్లపాటు దేశసేవలో భాగమైనందుకు ధర్మేంద్ర ప్రధాన్‌కు ధన్యవాదాలు" అని ఎక్స్‌లో పోస్టు చేశారు.

## ప్రహ్లాద్ జోషికి విద్యాశాఖ అప్పగింత ధర్మేంద్రప్రధాన్ రాజీనామా ఆమోదం

ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా అనంతరం విద్యాశాఖ బాధ్యతలను కేంద్ర ప్రభుత్వం మరో మంత్రి ప్రహ్లాద్ జోషికి అప్పగించింది. ప్రస్తుతం కన్స్యూమర్ ఎఫైర్స్ శాఖ మంత్రిగా ఉన్న ఆయనకు అదనపు బాధ్యతలు అప్పగించింది. ప్రధాని సలహా మేరకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రహ్లాద్ జోషికి విద్యాశాఖను కేటాయిస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఇక ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాను కూడా రాష్ట్రపతి ఆమోదించారు. కర్ణాటకలోని ధార్వాడ్ ప్రాంతానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రహ్లాద్ జోషి.. ఆహార, ప్రజాసరఫరా వ్యవహారాలు, పునరుత్పాదక ఇంధన శాఖ వ్యవహారాలను కూడా పర్యవేక్షిస్తున్నారు. భారత్ చొరవతో ఏర్పాటు చేసిన ఇంటర్నేషనల్ సోలార్ అలయన్స్‌కు ప్రెసిడెంట్‌గా ఉన్నారు.

## నేటితరం యువత ఆలోచనాపరులు వారిని అర్థం చేసుకుని ప్రేమగా చర్చించాలి

**– ఆదేశాలతో కాదు..అర్థవంతమైన చర్చలతో సాగాలి**
**– ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ సంచలన వ్యాఖ్యలు**

నేటితరం యువత ఆలోచనాపరులని, వారిని అర్థం చేసుకుని ముందుకు సాగాల్సి ఉందని ఆర్ఎస్ఎస్ అధినేత మోహన్ భగవత్ నేటి యువతపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఇప్పటి తరం మార్గదర్శకత్వం లేనిదో లేదా దారి తప్పినదో కాదని స్పష్టం చేశారు. వారిని అర్థం చేసుకోవడానికి ఆదేశాలు ఇవ్వడం కాకుండా అర్థవంతమైన చర్చలు జరపాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు.

నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంలో ఢిల్లీ వీధుల్లో విద్యార్థుల నిరసనలతో వాతావరణం అత్యంత వేడెక్కిన తరుణంలో ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. 'విశ్వ మాంగల్య సభ' కార్యక్రమంలో మాట్లాడిన మోహన్ భగవత్ తరాల మధ్య పెరుగుతున్న వ్యత్యాసాన్ని ప్రస్తావించారు. 'మేము యువకులుగా ఉన్నప్పుడు విధేయత చూపించే వాళ్లం. కానీ ఇప్పుడు పరిస్థితులు అలా లేవు. నేటి తరం ప్రశ్నించే తత్వాన్ని కలిగి ఉంది. కాబట్టి మనం వారికి ప్రతి విషయాన్ని కారణాలతో సహా వివరించాల్సి ఉంటుంది. వారిపై ఎనలేని ప్రేమను చూపిస్తూ, వారితో సమయం గడపాలి. కుటుంబాల్లో సంభాషణలు తగ్గిపోతుండటం ఆందోళనకరం. యువత నమ్మకాన్ని గెలవాలంటే హుకుం జారీ చేయడం కాదు, వారితో మాట్లాడాలి. వారికి ఓ ఆత్మీయ భావన కలిగించాలి. ఆదేశాలు జారీ చేయడం కాకుండా చర్చలు జరిపి, ఒక ఏకాభిప్రాయానికి రావడం ముఖ్యం అని భగవత్ పిలుపునిచ్చారు. జంతర్ మంతర్ వద్ద జరుగుతున్న ఆందోళనల గురించి భగవత్ ప్రత్యక్షంగా ఎలాంటి ప్రస్తావన చేయకపోయినప్పటికీ, ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో ఆయన వ్యాఖ్యలు అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఇతర రాష్ట్రాలకు కూడా పాకిన ఈ సీజేపీ నిరసనలపై ఆయన ఇప్పటివరకు ఎలాంటి ప్రకటన చేయలేదు. ముఖ్యంగా జూలై 20న పార్లమెంట్ సమీపంలో నిరసనకారులకు, పోలీసులకు మధ్య జరిగిన తీవ్ర ఘర్షణలు ప్రజా ఆగ్రహాన్ని మరింత పెంచాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ ట్విట్టర్ వేదికగా స్పందిస్తూ.. మోహన్ భగవత్ గారు, జంతర్ మంతర్ వద్ద జరుగుతున్న పరిణామాలపై గత నెల రోజులుగా మీరు పాటిస్తున్న మౌనం మీ ఉపన్యాసాల కంటే చాలా శక్తివంతంగా ఉందని విమర్శించారు. నీట్ పేపర్ లీక్ నిరసనల మధ్య ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ కీలక వ్యాఖ్యలు చేశారు. కొత్తతరం ప్రతి విషయాన్ని ప్రశ్నిస్తోందని, యువతకు సమాధానం ఇవ్వాల్సిందే అని స్పష్టం చేశారు. కొత్తతరంతో తల్లిదండ్రులు ఎక్కువ సమయం గడిపి వారి సందేహాలను నివృత్తి చేయాలని సూచించారు.ప్రస్తుత సమాజంలో వస్తున్న మార్పులను, యువత ఆలోచనా విధానాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. నేటి కాలంలో ప్రతీది మొబైల్‌లోనే నిక్షిప్తమై ఉందన్నారు. నేటి కుటుంబాల్లోనూ పరస్పర సంభాషణలు తగ్గిపోతున్నాయిని మోహన్ భగవత్ ఆందోళన వ్యక్తం చేశారు. పిల్లలతో మరింత ఆప్యాయంగా మెలగాలని, వారి కోసం సమయం కేటాయించి మాట్లాడాలని ఆయన హితవుపలికారు. ప్రస్తుతం కొత్తతరం ప్రతి అంశంపై ప్రశ్నలు లేవనెత్తుతోందని, వారికి కేవలం ఆదేశాలు ఇవ్వడం కాకుండా తగిన కారణాలను వివరించాల్సిన బాధ్యత పెద్దలపై ఉందని అభిప్రాయపడ్డారు. విదేశీ దండయాత్రలు, బ్రిటీష్ పాలన వల్ల భారత ప్రజల ఆలోచనా ధోరణి పూర్తిగా మారిపోయిందని ఆర్ఎస్ఎస్ చీఫ్ అన్నారు. బ్రిటీష్ పాలన వల్ల మన సాంప్రదాయాలు తప్పని, విదేశీ పద్ధతులే సరైనవనే భావన భారతీయుల్లో పెరిగిందని వ్యాఖ్యానించారు. కొత్త సాంకేతిక పరిజ్ఞానానికి భయపడాల్సిన అవసరం లేదన్నారు.

# మోదీ మొండి వైఖరికి దక్కిన ఓటమి

మొదటిపేజీ తరువాయి

విద్యావ్యవస్థ ప్రక్షాళనను కోరుతూ దేశవ్యాప్తంగా వీధుల్లోకి వచ్చి గళమెత్తిన లక్షలాది మంది యువత సాధించిన విజయమిదని ఆయన 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. ఇది సత్యానికి లభించిన విజయమని, ప్రధాని మోదీ మొండి వైఖరికి దక్కిన ఓటమి అని వ్యాఖ్యానించారు. అవినీతిమయమైన ఈ ప్రభుత్వం కారణంగా నష్టపోయిన కుటుంబాలు అన్నింటిదీ ఈ విజయమని పేర్కొన్నారు. విద్యార్థుల ప్రయోజనాల పరిరక్షణ కోసం పార్లమెంటు నుంచి వీధుల వరకు ఏకతాటిపై నిలిచి పోరాడిన ప్రతిపక్షాల ఐక్యతే ఈ విజయానికి కారణమని ఆయన స్పష్టంచేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ యువతరానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. నిరసనలు తెలుపుతున్న విద్యార్థులపై లాఠీచార్జి చేసి, దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై నటి ప్రియాంక చోప్రా సామాజిక మాధ్యమాల వేదికగా స్పందించారు. విద్యార్థుల పోరాటాన్ని ప్రస్తావిస్తూ.. ఇది తమ డిమాండ్ల కోసం దృఢంగా నిలబడి నిరసన తెలిపిన యువతకు, ప్రజాస్వామ్యానికి దక్కిన భారీ విజయమని ఆమె పేర్కొన్నారు. ఈ పోస్టు క్షణాల్లో వైరల్ కాగా దీనిపై ప్రియాంక చోప్రా స్పందిస్తూ 'నమస్కారం', 'లవ్' ఎమోజీలను జతచేసి తన మద్దతు చాటారు.

# కాక్రోచ్ ఉద్యమాన్ని హైజాక్ చేసే యత్నాలు ?

మొదటిపేజీ తరువాయి

జూలై 16న ప్రకటించిన ఫలితాల్లో పేద, వెనకబడిన వర్గాలకు చెందిన అనేక మంది విద్యార్థులు విజయాన్ని సాధించడం సంతోషకరమని అన్నారు. ఇదే సమయంలో బాధ్యతయుతమైన పదవుల్లో ఉన్న వ్యక్తులు విద్యార్థుల్ని తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయడం తనను బాధించిందని చెప్పారు. గత 10 రోజులుగా జరిగిన పరిణామాలు కలిచివేశాయని, ఇది నా వ్యక్తిగత ప్రతిష్టకు సంబంధించిన విషయం కాదని స్పష్టం చేసింది. జంతర్ మంతర్‌తో పాటు దేశవ్యాప్తంగా నెలకొన్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని, దేశవ్యతిరేక శక్తులు దీనిని ఉపయోగించుకోకుండా ఉండేందుకు, జాతీయ ఐక్యత కాపాడేందుకు, విద్యార్థుల భవిష్యత్తు న్యాయపరమైన చిక్కుల్లో పడకుండా ఉండేందుకు, వారు చదువులపై దృష్టి సారించేలా చేయడానే ఉద్దేశంతోనే ప్రధాన మంత్రికి రాజీనామా లేఖ సమర్పించినట్లు వెల్లడించారు. తనపై నమ్మకం ఉంచిన ప్రధాని మోడీకి, కేంద్ర మంత్రివర్గ సహచరులకు, విద్యాశాఖ అధికారులకు థాంక్స్ చెప్పారు. దేశ సేవే తన జీవిత లక్ష్యమని, భవిష్యత్తులోనూ ఒడిశా ప్రజలు, దేశ యువత కోసం సేవ చేస్తూనే ఉంటానని పేర్కొన్నారు.

# చట్టసభల వయోపరిమితి 21 ఏళ్లకు తగ్గించాలి

మొదటిపేజీ తరువాయి

విద్యార్థులపై నమోదైన కేసులను వెంటనే తొలగించాలని, వారి విజయాన్ని కాంగ్రెస్ ఖాతాలో వేసుకోబోమని స్పష్టం చేశారు. విద్యార్థులపై పెట్టిన కేసులను వెంటనే తొలగించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పార్లమెంట్‌లో కాంగ్రెస్ ఎంపీలంతా ఇదే నినాదాన్ని వినిపించాలని సూచించారు. విద్యార్థుల పోరాటం వల్లే కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేశారని, ఇది యువత సాధించిన విజయమని అన్నారు. విద్యార్థుల మొహాల్లో కనిపిస్తున్న ఆనందమే అసలైన విజయమని సీఎం రేవంత్ పేర్కొన్నారు. చప్పన్ ఇంచ్ ఛాతీ అంటూ గొప్పలు చెప్పుకునే నాయకత్వం.. దేశ యువత ముందు ఓడిపోయిందని విమర్శించారు. అయితే విద్యార్థులపై నమోదైన కేసులు ఇంకా తొలగించలేదని, వెంటనే వాటిని ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. నీట్ కారణంగా ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల కుటుంబాలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పరామర్శించలేదని ఆరోపించారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించే వరకూ వారి తరఫున కాంగ్రెస్ పోరాటం కొనసాగిస్తుందని సీఎం స్పష్టం చేశారు. విద్యార్థుల పోరాటానికి కేంద్ర ప్రభుత్వం దిగివచ్చిందని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. కేంద్రం మెడలు వంచినందుకే ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారని పేర్కొన్నారు. మోదీ చరిష్మా తగ్గిందని, ఆయన చర్యలను ప్రపంచం ఖండించిందని వ్యాఖ్యానించారు. జెన్ జీ యువతకు చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పించాలని మహేష్ గౌడ్ అన్నారు. 21 ఏళ్లకే చట్టసభల్లోకి వచ్చే అవకాశం కల్పించేలా చట్టం తీసుకురావాలని, ఈ మార్పును తెలంగాణ నుంచే ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సహా పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు, జెన్ జీలు పాల్గొన్నారు.

# ఎల్‌నినోతో రైతులకు అండగా నిలవండి

మొదటిపేజీ తరువాయి

డ్రిప్ వ్యవసాయ పద్ధతిలో తక్కువ నీరు, విద్యుత్ ఉపయోగించి అధిక దిగుబడి సాధించవచ్చని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. పంటల వైవిధ్యీకరణకు మైక్రో ఇరిగేషన్ కీలకమని అన్నారు. ఆయిల్‌పామ్ సాగుకు డ్రిప్ సదుపాయాలను వెంటనే కల్పించాలని మైక్రో ఇరిగేషన్ కంపెనీలకు హుకుం జారీ చేశారు. అవగాహన కార్యక్రమాల్లో ఆయా కంపెనీలు తప్పనిసరిగా పాల్గొనాలని, పెండింగ్ బిల్లుల

చెల్లింపునకు కృషి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. గత రెండేళ్లలో మైక్రో ఇరిగేషన్ కంపెనీలకు కాంగ్రెస్ ప్రభుత్వం రూ.400 కోట్లు చెల్లించిందని ఈ సందర్భంగా వెల్లడించారు. కంపెనీల పనితీరుపై జిల్లాల వారీగా నిరంతర సమీక్ష నిర్వహిస్తామని పేర్కొన్నారు. సూక్ష్మ సాగునీటి విస్తరణలో దేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలవాలని మంత్రి తుమ్మల ఆకాంక్షించారు.

# విద్యార్థులే నిజమైన దేశభక్తులు

మొదటిపేజీ తరువాయి

విద్యార్థులు తమ హక్కుల కోసం, పారదర్శకమైన విద్యా వ్యవస్థ కోసం చేసిన పోరాటం దేశ ప్రజాస్వామ్య స్ఫూర్తికి నిదర్శనమని రాహుల్ పేర్కొన్నారు. వారి ఐక్యత, పట్టుదల చూస్తే గర్వంగా ఉందని ఆయన అన్నారు. ఈ పరిణామం విద్యా రంగంలో సంస్కరణలకు దారి తీస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. 'విద్యార్థులపై ఎవరైతే దాడి చేసి, వారిని కొట్టి, వారిపై కాల్పులు జరిపారో, వారందరికీ శిక్ష పడాల్సిందే. ఈ విషయాన్ని ప్రభుత్వానికి మరోసారి గుర్తు చేస్తున్నాను' అని రాహుల్ పేర్కొన్నారు. అలాగే, దేశ విద్యార్థుల గౌరవం, వారి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని భారత ప్రధానమంత్రి దాడులకు గురైన విద్యార్థులకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యార్థుల ఆకాంక్షలను గౌరవిస్తూ ప్రభుత్వం విద్యా వ్యవస్థను మరింత పారదర్శకంగా, బాధ్యతాయుతంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకోవాలని రాహుల్ గాంధీ సూచించారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడంపై కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ హర్షం వ్యక్తం చేశారు. ఇది దేశ యువత సాధించిన విజయమని ఆమె పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజల ఆకాంక్షలే అంతిమమని, యువత తమ గళాన్ని వినిపించి కేంద్ర ప్రభుత్వానికి గుణపాఠం చెప్పిందని అన్నారు. విద్యా వ్యవస్థలో నెలకొన్న సమస్యలపై విద్యార్థులు చేసిన పోరాటం ఫలించిందని ప్రియాంక గాంధీ వ్యాఖ్యానించారు. ఇది కోట్లాది మంది విద్యార్థుల విజయమని తెలిపారు. విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకురావాలనే లక్ష్యంతో విద్యార్థులు పెద్ద ఎత్తున ఉద్యమించారని, వారి పోరాటం దేశవ్యాప్తంగా చర్చకు దారితీసిందని అన్నారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం మరింత బాధ్యతగా వ్యవహరించాలని కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేశారు. విద్యా వ్యవస్థలో పారదర్శకత, నాణ్యత పెంచేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

# ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారు!

**శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్**

- అవును కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారు
- సంఘవిద్రోహుల చేతిలో అమాయక విద్యార్థులు బలి కాకూడదు అంటూ ధర్మేంద్ర ప్రధాన్ తన రాజీనామా లేఖలో వ్రాశారు.
- తన జీవితాన్ని విద్యార్థులకు యువకులకు అంకితం చేసి జాతీయవాద సిద్ధాంతాలతో బ్రతుకుతున్న ధర్మేంద్ర ప్రధాన్ విద్యార్థుల కొరకు రాజీనామా చేశారు
- దేశానికి పనికిరాని ఈ జీవితం వృధా... అనే ప్రమాణంతో పనిచేసిన,పనిచేస్తున్న ధర్మేంద్ర ప్రధాన్ తను ఒకడుగు వెనక్కి వేసి, రాజీనామా చేసి, దేశాన్ని గెలిపించాడు
- వీధి పోరాటాల శక్తులకు మోదీ సర్కార్ లొంగిపోయిందా?


1996 సం.లో ఒడిశా రాష్ట్రంలోని రూర్కెలా లో ఎగ్జామ్ పేపర్ లీక్ పై జరిగిన ఉద్యమాల్లో విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించిన అప్పటి విద్యార్థి నాయకుడు ధర్మేంద్ర ప్రధాన్.

అవును, పైకి చూస్తే అలాగే కనిపిస్తోంది.అత్యంత విశ్వసనీయ వర్గాల నుండి అందిన సమాచారం ప్రకారం ఈ హఠాత్తు నిర్ణయం వెనుక ఉన్న కారణాలు బహిర్గతం అయ్యాయి.

ప్రధాన్ రాజీనామా చేయాలనే ఈ దుర్మార్గుల డిమాండ్‌ను ప్రభుత్వం తిరస్కరించిన తర్వాత, ఆత్మహత్యల పేరుతో 3-4 గురు విద్యార్థులను సజీవ దహనం చేయాలని ప్లాన్ చేసినట్లు ఐబీ (IB) వర్గాలు నివేదించాయి.

- దానివల్ల భారతదేశం ఎంతటి హింసలోకి నెట్టబడేదో మీరు ఊహించవచ్చు. వారాంతంలో భారీ హింసాకాండకు ప్లాన్ చేశారనే విషయంపై ఇంటలిజెన్స్ వర్గాలకు రెండు రోజుల క్రితమే ముందస్తు సమాచారం అందింది.

- మోదీ సర్కార్ ఈ దుష్ట పన్నాగాలను తిప్పికొట్టింది.

ఇప్పుడు ఈ దుర్మార్గుల వెనుక ఉన్న రాజకీయ శక్తులకు, ప్లాన్ చేసిన హింసతో ముందుకు వెళ్ళడానికి ఎటువంటి సమర్థనీయమైన కారణం మిగలలేదు.

ఒకవేళ వారు ఇప్పటికీ అలా చేస్తే.... ఆ తర్వాత ప్రభుత్వం తీసుకునే భారీ చర్యకు ప్రజల నుండి అపారమైన మద్దతు లభిస్తుంది, ఈసారి ఆ దుర్మార్గులపై ఎవరికీ ఎటువంటి సానుభూతి ఉండదు.

- కొన్నిసార్లు దేశ ప్రయోజనాల కోసం ఒక అడుగు వెనక్కి వేయడం అర్థవంతం అవుతుంది, మోదీ సర్కార్ మళ్లీ అదే చేసింది.




బీజేపీ మద్దతుదారులు ప్రస్తుతం చాలా కోపంగా,బాధతో ఉండవచ్చు, కానీ మోదీ జీ వ్యవసాయ చట్టాలను వెనక్కి తీసుకున్నప్పటి రైతుల నిరసనలను నేను వారికి గుర్తు చేసుకోవాలి.

- మరోసారి ఆ రోజుల్లోకి వెళ్దాం.

ఆ సమయంలో కూడా ఇదే రకమైన స్క్రిప్ట్ ప్లాన్ చేశారు. కొంతమంది నిరసనకారులను చంపి, ఆ నెపం మోదీ సర్కార్‌పై నెట్టాలనే ప్లాన్ ఉందంటూ ఆ సమయంలోనూ ఐబీ నివేదికలు హెచ్చరించాయి.

కొన్ని మతపరమైన ప్రదేశాలలో అప్పటికే ఆయుధాలు నిల్వ చేశారు మరియు పంజాబ్‌లో మారణహోమం సృష్టించడానికి ప్లాన్ చేశారు. ఖలిస్తానీ శక్తులు ఈ దుష్ట పన్నాగంలో చురుగ్గా పాల్గొన్నాయి.

ఆ సమయంలో కూడా, ప్రధాని నరేంద్ర మోదీ జీ ఒక అడుగు వెనక్కి వేసి వ్యవసాయ చట్టాలను ఉపసంహరించుకున్నారు.

ఆ సమయంలో ఆయన అన్న మాటలు గుర్తు ఉన్నాయా?

- "రైతుల హితం కోసమే వ్యవసాయ చట్టాలను తెచ్చాను, దేశ హితం కోసం వాటిని వెనక్కి తీసుకుంటున్నాను."

కానీ ఆ తర్వాత ఏం జరిగిందో మర్చిపోకండి. దీని వెనుక ఉన్న ఖలిస్తానీ ముఖాలన్నీ బయటపడ్డాయి, ఆ దేశద్రోహ శక్తులపై భారీ అణచివేత చర్యలు జరిగాయి, ఖలిస్తానీ ఉద్యమం మళ్లీ పుంజుకోకుండా తుడిచిపెట్టేశారు.

- కాబట్టి ప్రశాంతంగా ఉండండి, మోదీ-షా జీలు తమ తదుపరి చర్యను ప్రారంభిస్తారు.

ప్రస్తుతం కూడా ఈ రాజకీయ దుర్మార్గులకు అందుతున్న నిధుల వివరాలన్నింటినీ నిఘా సంస్థలు సేకరించాయి.

వారి వెనుక ఉన్న వ్యక్తులను గుర్తించారు మరియు త్వరలోనే కఠినమైన చర్యలు ఉంటాయి. భవిష్యత్తులో దేశాన్ని ఎవరూ బందీగా మార్చడానికి సాహసించనంత తీవ్రంగా ఆ చర్యలు ఉంటాయి.

- ఈ ఆర్టికల్ రాస్తున్న సమయంలోనే.... నిరసనలు ఆగిపోవని అభిజీత్ దీప్కే చెప్పారు.

సరే, ఆపకండి. నిజమైన విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రుల దృష్టిలో మోదీ సర్కార్ ఆలోచనకు, కృషికి, ఆవేదనకు అపార సానుభూతి, గౌరవం దక్కింది.

- ప్రజా భావోద్వేగాలను తమకు అనుకూలంగా ఎలా మార్చుకోవాలో ప్రభుత్వానికి బాగా తెలుసు మరియు ఈ పరిస్థితిలో అది "ఇప్పుడు" ఏం చేయాలో అదే చేస్తుంది.

అన్ని డిమాండ్లు అప్పుడే నెరవేరాయి కాబట్టి, ఇప్పుడు ఎవరైనా 'ఆత్మహూతి' చేసుకున్నా ఎవరూ బాధపడరు.ఎందరు అమాయకులను చంపుతారో చంపండి.ప్రజలు చూస్తున్నారు,,

- మోదీ సర్కార్ స్పందించే సమయం కాదు, చర్యలు తీసుకునే సమయం ఆసన్నమైంది.

మనం మన భావోద్వేగాలను అదుపులో ఉంచుకుని, అత్యంత ప్రతిభావంతులైన మేధావులను మరియు శక్తులను వారి పనిని చేయనివ్వడం మంచిది. విదేశీ శక్తుల మద్దతు ఉన్న ఏ శక్తులకూ భారత్ ఎప్పుడూ తలవంచలేదు, భవిష్యత్తులోనూ తలవంచదు. దేశం కోసం తలకోసుకుంటాం..కానీ తలవంచం..

**భారత్ మాతా కి జై**

## ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి

- బీజేవైఎం రాష్ట్ర వ్యాప్త ఉద్యమ పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎంపీ ఈటల రాజేందర్
- విద్యార్థుల హక్కుల కోసం పోరాటం కొనసాగుతుంది: రాగం అర్జున్

**కరపత్రం ప్రతినిది మేడ్చల్-మల్కాజ్గిరి, జూలై 25**

రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉంచిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా యువ మోర్చా (బీజేవైఎం) చేపట్టిన రాష్ట్రవ్యాప్త ఉద్యమంలో భాగంగా శనివారం మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు రాగం అర్జున్ ఆధ్వర్యంలో పోస్టర్ విడుదల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన ఉద్యమ పోస్టర్‌ను ఆవిష్కరించి ఉద్యమానికి శ్రీకారం చుట్టారు.=ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధుల విడుదలలో కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని



విమర్శించారు. దీనివల్ల వేలాది మంది విద్యార్థులు ఉన్నత విద్యను కొనసాగించడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం భారతీయ జనతా పార్టీ, భారతీయ జనతా యువ మోర్చా నిరంతరం పోరాటం కొనసాగిస్తాయని స్పష్టం చేశారు. బీజేవైఎం మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు రాగం అర్జున్ మాట్లాడుతూ, విద్యార్థుల సమస్యల పరిష్కారమే యువ మోర్చా ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రభుత్వం వెంటనే పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించే వరకు ప్రజా స్వామ్యబద్ధంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు బుద్ధి శ్రీను, మాజీ జిల్లా అధ్యక్షుడు పట్లోళ్ల విక్రమ్ రెడ్డి, జిల్లా కన్వీనర్ ప్రవీణ్ రావు, మహిళా మోర్చా జిల్లా సహ కన్వీనర్ సుగుణ రెడ్డి, బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి వరప్రసాద్ రెడ్డి, యువ మోర్చా నాయకులు సామల పవన్ రెడ్డి, చిత్రాంజన్ రెడ్డి, విక్రమ్ సింగ్, జిల్లా నాయకులు మధుసూదన్ గౌడ్, బోయిని శివ సాయి గౌడ్, నరేందర్ రెడ్డి, శరత్, గణేష్, ప్రణయ్, మధు, పవన్ గౌడ్తో పాటు బీజేపీ, బీజేవైఎం జిల్లా, మండల, శక్తికేంద్ర, బూత్ స్థాయి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ పోస్టర్ విడుదల కార్యక్రమం ద్వారా విద్యార్థుల సమస్యల పరిష్కారంపై బీజేవైఎం తన పోరాట పటిమను మరోసారి చాటిచెప్పిందని నాయకులు పేర్కొన్నారు.

## కార్గిల్ వీరుల త్యాగం భారత జాతికి శాశ్వత స్ఫూర్తి

- వీర జవాన్ల త్యాగాలు చిరస్మరణీయం
- అమర జవాన్ల సేవలను యావత్ దేశం ఎన్నటికీ మరువదు
- వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య




**కరపత్రం ప్రతినిది బ్యూరో, జూలై 26**

కార్గిల్ యుద్ధంలో భారత సైనికులు ప్రదర్శించిన అపార ధైర్యసాహసాలు, దేశభక్తి, త్యాగనిరతి భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పేర్కొన్నారు. జూలై 26న విజయోత్సవ దివస్ సందర్భంగా కార్గిల్ అమరులకు ఘనంగా నివాళులు అర్పిస్తూ.. వారి త్యాగనిరచని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ..

1999లో కార్గిల్ యుద్ధంలో అత్యంత క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటూ భారత సైన్యం శత్రువులను సమర్థవంతంగా తిప్పికొట్టి విజయం సాధించడం దేశ గర్వకారణమని ఎంపీ అన్నారు. ఆ విజయానికి ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడి అమరులైన వీర జవాన్ల త్యాగాలు భారత జాతికి ఎల్లప్పుడూ స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు. దేశ సార్వభౌమత్వాన్ని, భౌగోళిక సమగ్రతను కాపాడేందుకు సరిహద్దుల్లో విధులు నిర్వర్తిస్తున్న ప్రతి సైనికుడి సేవ అమూల్యమని, వారి కుటుంబాల త్యాగం కూడా అంతే గొప్పదని ఎంపీ తెలిపారు. భారత ప్రజలందరూ సైనికుల పట్ల కృతజ్ఞతాభావంతో ఉండాలని, వారి సేవలను గౌరవించడం ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. నేటి యువత కార్గిల్ వీరుల త్యాగస్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని దేశభక్తి, క్రమశిక్షణ, సేవాభావంతో ముందుకు సాగాలని ఎంపీ పిలుపు నిచ్చారు. దేశ రక్షణ కోసం ప్రాణాలను అర్పించిన అమర జవాన్లకు కార్గిల్ విజయోత్సవ దివస్ సందర్భంగా ఘన నివాళులు అర్పిస్తూ, వారి త్యాగం భారతదేశ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిపోతుందని డాక్టర్ కడియం కావ్య పేర్కొన్నారు.

## రాహుల్ గాంధీ పోరాటానికి కేంద్రం తలొగ్గింది..

## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యార్థుల విజయమే: ఎర్రబెల్లి స్వర్ణ

- నీట్ లీకేజీ వ్యవహారంలో కాంగ్రెస్ ఉద్యమమే ఫలితమిచ్చింది
- మృతుల కుటుంబాలకు రూ.1 కోటి ఎక్స్‌గ్రేషియా, ఒక ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్

**కరపత్రం ప్రతినిది బ్యూరో, జూలై 25**

నీట్ ప్రశ్నాపత్రాల లీకేజీ వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వం చివరకు దిగివచ్చి కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం విద్యార్థుల ఉద్యమానికి దక్కిన విజయమని రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ పేర్కొన్నారు. ఈ విజయానికి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ చేపట్టిన నిరంతర పోరాటమే ప్రధాన కారణమని ఆమె అన్నారు. శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఎర్రబెల్లి స్వర్ణ మాట్లాడుతూ.. నీట్ పేపర్ లీకేజీపై దేశవ్యాప్తంగా విద్యార్థులు 28



రోజులుగా ఆందోళనలు చేపట్టినా కేంద్ర ప్రభుత్వం స్పందించలేదని విమర్శించారు. అయితే విద్యార్థుల పక్షాన కాంగ్రెస్ పార్టీ నిలబడి, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా ఉద్యమాలు చేపట్టడంతో కేంద్ర ప్రభుత్వం ఒత్తిడికి లోనై చివరకు నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడిన ఏ ప్రభుత్వానికీ ప్రజలు క్షమించరని, విద్యార్థుల ఆకాంక్షలను విస్మరించిన ప్రభుత్వాలు చరిత్రలో నిలవలేదని ఆమె అన్నారు. రాబోయే రోజుల్లో ప్రజా సమస్యలపై కాంగ్రెస్ పార్టీ మరింత బలంగా పోరాడుతుందని, ప్రజా వ్యతిరేక విధానాలను ఓడించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.

నీట్ ఆందోళనల సందర్భంగా ప్రాణాలు కోల్పోయిన విద్యార్థులకు ఎర్రబెల్లి స్వర్ణ ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడిన విద్యార్థులకు అత్యుత్తమ వైద్యసేవలు అందించాలని, మృతుల కుటుంబాలకు రూ.1 కోటి చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించి, కుటుంబంలోని ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆమె డిమాండ్ చేశారు.

## నేడు ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

**కరపత్రం ప్రతినిది హైదరాబాద్, జూలై 26**

బర్కతురలోని జీవశ్రీ ఆయుర్వేదిక్ వెల్నెస్ కేంద్రంలో నేడు (ఆదివారం) ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 2:30 గంటల వరకు ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు డాక్టర్ జి.సత్యదీప తెలిపారు. వైద్య శిబిరంలో బిఎండి స్క్రీనింగ్, ఆయుర్వేద కన్సల్టేషన్, ఎముకల ఆరోగ్య మార్గదర్శనం, ఉంటుందని తెలిపారు. శాస్త్రీయంగా ఆయుర్వేదంపై ప్రజలు అవగాహన కలిగి ఉండటం అవసరమని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన పురాతన ఆయుర్వేద వైద్యాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వివరాలకు సెల్: 8121005684.

## కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యార్థుల విజయానికి తొలి మెట్టు: వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య

**కరపత్రం ప్రతినిది బ్యూరో, జులై 26**

కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యార్థుల ఉద్యమ విజయానికి నిదర్శనమని, కేంద్ర ప్రభుత్వానికి యువత ఇచ్చిన గట్టి హెచ్చరికగా నిలిచిందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఎంపీ ఈ మేరకు స్పందించారు. విద్యార్థుల భవిష్యత్తు, విద్యా వ్యవస్థ పరిరక్షణ కోసం 26 రోజులపాటు నిరంతరాయంగా సాగిన ఉద్యమం ఫలితంగానే ఈ పరిణామం చోటుచేసుకుందని పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా విద్యార్థులు తమ భవిష్యత్తుకు



సంబంధించిన అంశాలపై సంఘటితంగా పోరాడటం ప్రజాస్వామ్య వ్యవస్థకు బలాన్నిస్తుందని అన్నారు. ఉద్యమంలో పాల్గొన్న ప్రతి విద్యార్థికి, విద్యార్థి సంఘాలకు ఎంపీ అభినందనలు తెలిపారు. కేంద్ర బీజేపీ ప్రజల అసలు సమస్యలను పక్కనపెట్టి మత రాజకీయాలతో ముందుకు సాగాలనే ప్రయత్నాలను యువత తిరస్కరిస్తోందని విమర్శించారు. ఈ ఉద్యమం ద్వారా విద్యార్థులు తమ శక్తి ఏమిటో దేశానికి చూపించారని అన్నారు. ఇకపై కూడా ప్రజల సమస్యలను విస్మరిస్తూ అదే విధానాలతో పాలన కొనసాగించాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తే దేశ ప్రజలతో పాటు విద్యార్థులు, యువత కూడా సంఘటితంగా తగిన సమాధానం చెబుతారని కడియం కావ్య హెచ్చరించారు. ఉద్యమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య మరోసారి ధన్యవాదాలు తెలిపారు.

## కార్గిల్ వీరుల త్యాగం చిరస్మరణీయం.. దేశభక్తి ప్రతి భారతీయుడి బాధ్యత

**కరపత్రం ప్రతినిది బ్యూరో, జూలై 26**

కార్గిల్ యుద్ధంలో దేశ రక్షణ కోసం ప్రాణాలను అర్పించిన అమర జవాన్ల త్యాగాలు భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని 16వ డివిజన్ బీజేపీ అధ్యక్షురాలు జాలిగాపు ప్రసన్న - రాంప్రసాద్ అన్నారు. కార్గిల్ విజయోత్సవ దివస్ - జూలై 26 సందర్భంగా.. 16వ డివిజన్ బిజెపి అధ్యక్షురాలు జాలిగాపు ప్రసన్న-రాంప్రసాద్ అమర వీరులను ఘనంగా స్మరించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశ సార్వభౌమత్వాన్ని కాపాడేందుకు భారత సైనికులు ప్రదర్శించిన అపార ధైర్యసాహసాలు, అంకితభావం ప్రతి భారతీయుడికి ఆదర్శమని అన్నారు. కార్గిల్ విజయాన్ని కేవలం సైనిక విజయంగా కాకుండా, దేశభక్తి, ఐక్యత, త్యాగానికి ప్రతీకగా భావించాలని పేర్కొన్నారు. స్వదేశం కోసం ప్రాణత్యాగం చేసిన అమర జవాన్ల సేవలను దేశం ఎన్నటికీ మరువదని, వారి త్యాగస్ఫూర్తిని భావితరాలకు తెలియజేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. యువత దేశభక్తిని పెంపొందించుకుని, జాతి అభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. కార్గిల్ అమరవీరుల త్యాగం భారత జాతికి శాశ్వత

కరపత్రం తెలుగు దిన పత్రిక

ఆదివారం జూలై 26, 2026

# 27, 28, 29 తేదీల్లో అపోలో రీచ్ ఎన్ఎస్ఆర్ లో ఉచిత న్యూరో క్యాంప్

▪ ప్రముఖ న్యూరో సర్జన్ డా. అభిలాష్ గజ్జల

**కరపత్రం ప్రతినిధి హుజురాబాద్, జూలై 26**




మెదడు, నరాలు, వెన్నుపూస సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న రోగుల కోసం వరంగల్ కొత్తపేటలోని అపోలో రీచ్ ఎన్ఎస్ఆర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఈ నెల 27, 28, 29 తేదీల్లో మూడు రోజుల పాటు ఉచిత న్యూరో వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఆస్పత్రి యాజమాన్యం తెలిపింది. ప్రతిరోజూ ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు శిబిరం కొనసాగనుంది.

ప్రముఖ కన్సల్టెంట్ న్యూరో సర్జన్ డా. అభిలాష్ గజ్జల రోగులను స్వయంగా పరీక్షించి, వ్యాధి తీవ్రతను బట్టి తగిన చికిత్స సూచనలు అందించనున్నారు. దీర్ఘకాలిక తలనొప్పి, పక్షవాతం, కాళ్లు--చేతుల తిమ్మిర్లు, మెడ, వెన్నునొప్పి, డిస్క్ సమస్యలు, నరాల బలహీనత వంటి సమస్యలతో బాధపడుతున్న వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వైద్యులు సూచించారు.

శిబిరానికి వచ్చే రోగులకు న్యూరో ప్రొఫైల్ రక్త పరీక్షలు, సీటీ స్కాన్, ఎన్‌సీఎస్, ఈఈజీ వంటి నిర్ధారణ పరీక్షలను రూ.1,000 ప్రత్యేక రాయితీ ధరకు అందించడంతో పాటు, అవసరమైన స్పైన్ శస్త్రచికిత్సలపై 20 శాతం వరకు తగ్గింపు కల్పిస్తున్నట్లు ఆస్పత్రి ప్రతినిధులు తెలిపారు. నరాల సంబంధిత సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స తీసుకుంటే మెరుగైన ఫలితాలు సాధించవచ్చని పేర్కొన్నారు.

శిబిరానికి హాజరు కావాలనుకునే వారు ముందస్తుగా పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు 94598 75555 నంబర్‌ను సంప్రదించాలని, శిబిరం అపోలో రీచ్ ఎన్ఎస్ఆర్ హాస్పిటల్, కొత్తపేట క్రాస్ రోడ్, అరేపల్లి, వరంగల్లో నిర్వహించబడుతుందని తెలిపారు.

# దేశ రక్షణలో జవాన్ల త్యాగం చిరస్మరణీయం


▪ కార్గిల్ విజయం భారత సైనికుల పరాక్రమానికి నిదర్శనం

▪ కార్గిల్ వీరుల సాహసగాథలు యువతకు నిత్య స్ఫూర్తి

▪ ప్రముఖ సామాజికవేత్త, విద్యావేత్త, శ్రీనివాస రామానుజన్ ఒలింపియాడ్ స్కూల్ అధినేత లయన్ డాక్టర్ ముచ్చ రాజిరెడ్డి

**కరపత్రం ప్రతినిధి బ్యూరో, జూలై 26**

కార్గిల్ యుద్ధంలో దేశ సమగ్రత, సార్వభౌమాధికార పరిరక్షణ కోసం ప్రాణాలను అర్పించిన అమర జవాన్ల త్యాగాలు భారత జాతికి శాశ్వత స్ఫూర్తిగా నిలిచాయని ప్రముఖ సామాజికవేత్త, విద్యావేత్త, శ్రీనివాస రామానుజన్ ఒలింపియాడ్ స్కూల్ అధినేత లయన్ డాక్టర్ ముచ్చ రాజిరెడ్డి పేర్కొన్నారు. కార్గిల్ విజయోత్సవ దివాస్ – జూలై 26 సందర్భంగా అమర వీరులకు ఘనంగా నివాళు లర్పిస్తూ.. వారి త్యాగనిరతిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ముచ్చ రాజిరెడ్డి మాట్లాడుతూ.. 1999లో కార్గిల్ పర్వత ప్రాంతాల్లో అత్యంత ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటూ భారత సైన్యం సాధించిన




విజయం దేశ చరిత్రలో సువర్ణ అధ్యాయంగా నిలిచిందని ఆయన అన్నారు. మాతృభూమి రక్షణ కోసం ప్రాణత్యాగానికి వెనుకాడని భారత జవాన్ల ధైర్య సాహసాలు ప్రపంచానికి భారత సైనిక శక్తిని చాటిచెప్పాయని కొనియాడారు. దేశ ప్రజల భద్రత కోసం సరిహద్దుల్లో అహర్నిశలు అప్రమత్తంగా విధులు నిర్వహిస్తున్న సైనికుల సేవలు అమూల్య మైనవని, వారి అంకితభావం వల్లే దేశ ప్రజలు ప్రశాంతంగా జీవిస్తున్నారని పేర్కొన్నారు. కార్గిల్ అమర వీరుల త్యాగం భారత త్రివర్ణ పతాకం ఔన్నత్యాన్ని మరింత పెంచిందని అన్నారు. యువత లో దేశభక్తి, క్రమశిక్షణ, సేవా దృక్పథాన్ని పెంపొందించడంలో కార్గిల్ యుద్ధ వీరుల జీవితాలు ఆదర్శంగా నిలుస్తాయని చెప్పారు. విద్యాసంస్థల్లో కార్గిల్ యుద్ధ చరిత్రను విద్యార్థులకు పరిచయం చేయడం ద్వారా జాతీయ చైతన్యం, దేశసేవ పట్ల అంకితభావం పెంపొందుతుందని వ్యాఖ్యానించారు. కార్గిల్ విజయ్ దివస్ అనేది కేవలం విజయాన్ని స్మరించుకునే రోజు మాత్రమే కాదని, దేశం కోసం ప్రాణాలను అర్పించిన అమర వీరుల త్యాగాలను గౌరవంగా గుర్తుచేసుకునే పవిత్ర దినమని పేర్కొన్నారు. చివరగా కార్గిల్ అమర జవాన్లందరికీ శతకోటి వందనాలు తెలియజేస్తూ, వారి త్యాగం యావత్ భారత జాతికి యుగయుగాల పాటు స్ఫూర్తిదాయకంగా నిలిచిపోతుందని లయన్ డాక్టర్ ముచ్చ రాజిరెడ్డి పేర్కొన్నారు.

# హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి. విజయ్ సేన్ రెడ్డిని కలిసిన జిల్లా కలెక్టర్

**హనుమకొండ, జూలై 25**



హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి శనివారం హన్మకొండ లోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి. విజయ్ సేన్ రెడ్డిని, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసి స్వాగతం పలికారు.

# హనుమకొండలో మూడు కొత్త కోర్టులు ప్రారంభం








▪ సత్వర న్యాయం వైపు మరో ముందడుగు

▪ పెండింగ్ కేసుల త్వరిత పరిష్కారమే లక్ష్యం - హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి. విజయసేన రెడ్డి

**కరపత్రం ప్రతినిధి హనుమకొండ, జూలై 25**

ప్రజలకు వేగవంతమైన, సమర్థవంతమైన న్యాయ సేవలు అందించాలనే లక్ష్యంతో హనుమకొండ జిల్లా కోర్టు ఆవరణలో మూడు కొత్త అదనపు న్యాయస్థానాలు శనివారం ప్రారంభమయ్యాయి. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి. విజయసేన రెడ్డి ఈ నూతన కోర్టులను ప్రారంభించి, రాష్ట్రంలో పెరుగుతున్న జనాభా, కేసుల భారాన్ని దృష్టిలో ఉంచుకుని న్యాయవ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం, హైకోర్టు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి. విజయసేన రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలకు సత్వర న్యాయం అందించడమే న్యాయవ్యవస్థ ప్రధాన లక్ష్యమని, అందుకు న్యాయమూర్తులు, న్యాయవాదులు పరస్పర సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. నూతనంగా ప్రారంభించిన మూడవ అదనపు జిల్లా కోర్టు, ఐదవ మున్సిఫ్ కోర్టు, ఆరవ మున్సిఫ్ కోర్టు శనివారం నుంచే కార్యకలాపాలు ప్రారంభించడం హనుమకొండ జిల్లా న్యాయ వ్యవస్థకు మరింత బలాన్నిస్తుందని పేర్కొన్నారు.

అనంతరం వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ (ఋూూూ) పునర్నిర్మించిన నూతన భవనాన్ని జస్టిస్ విజయసేన రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉచిత న్యాయ సహాయం, నాల్సా పథకాలపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించి, ప్రతి అర్హుడికి న్యాయ సేవలు చేరేలా కృషి చేయాలని అధికారులకు సూచించారు.

కార్యక్రమం అనంతరం వరంగల్, హనుమకొండ బార్ అసోసియేషన్ ప్రతినిధులు జిల్లా కోర్టు ప్రాంగణంలో నెలకొన్న మౌలిక వసతుల సమస్యలను హైకోర్టు న్యాయమూర్తి దృష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యంగా పార్కింగ్ కొరత, భద్రతా ఏర్పాట్లపై వినతిపత్రం సమర్పించగా, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు త్వరలోనే చేపడతామని జస్టిస్ విజయసేన రెడ్డి హామీ ఇచ్చారు.

అదేవిధంగా యునైటెడ్ వరంగల్ జిల్లా అడ్వకేట్స్ కో–ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు ఉప్పు కృష్ణారావు, ఉపాధ్యక్షుడు చెన్నూరి రమేష్, ప్రధాన కార్యదర్శి ఏ. కిరణ్ సింగ్ హైకోర్టు న్యాయమూర్తికి వినతిపత్రం అందజేసి, సొసైటీ అభివృద్ధికి న్యాయవ్యవస్థ సహకారం అందించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో వరంగల్, హనుమకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు వి.బి. నిర్మల గీతాంబ, ఎం.ఆర్. సునీత, ఇతర న్యాయమూర్తులు, వరంగల్, హనుమకొండ బార్ అసోసియేషన్ అధ్యక్షులు సి.హెచ్. ఉపేందర్, సి.హెచ్. రామకృష్ణ, రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుడు ఎం. సహోదర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు నాగేందర్, నరేందర్, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, ప్రభుత్వ న్యాయవాదులు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# సికింద్రాబాద్‌కు చెందిన వృద్ధుడు అదృశ్యం.. ఆచూకీ తెలిపితే సమాచారం ఇవ్వాలని కుటుంబ సభ్యుల విజ్ఞప్తి

▪ ఏప్రిల్ 10 నుంచి కనిపించకుండా పోయిన భూపతి యాదగిరి

▪ సమాచారం తెలిసిన వారు వెంటనే సంప్రదించాలని కుటుంబ సభ్యుల అభ్యర్థన

**కరపత్రం ప్రతినిధి వరంగల్, జూలై 26**



సికింద్రాబాద్‌కు చెందిన భూపతి యాదగిరి (78) అనే వృద్ధుడు ఈ ఏడాది ఏప్రిల్ 10వ తేదీ మధ్యాహ్నం సుమారు 2 గంటల సమయంలో ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి ఇంటికి చేరుకోలేదు. అప్పటి నుంచి ఆయన ఆచూకీ తెలియకపోవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు పలు ప్రాంతాల్లో వెతికినప్పటికీ ఆయన గురించి ఎలాంటి సమాచారం లభించలేదు. దీంతో ప్రజల సహకారం కోరుతూ వృద్ధుడి ఫొటోతో కూడిన ప్రకటనను విడుదల చేశారు. భూపతి యాదగిరి ఆచూకీ తెలిసిన వారు లేదా ఎక్కడైనా కనిపించినట్లయితే వెంటనే,88856 99153, 8885566536,నంబర్లకు సమాచారం అందించాలని కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేశారు.ప్రజలు మానవతా దృక్పథంతో స్పందించి, వృద్ధుడి ఆచూకీ లభించేలా సహకరించాలని వారు కోరారు.

# బీఎస్ఐటీ సాఫ్ట్‌వేర్ సర్వీసెస్ అభివృద్ధి చేసిన..

▪ శ్రీ కల్యాణ వెంకటేశ్వర స్వామి దేవస్థానం అధికారిక వెబ్ పోర్టల్ ఆవిష్కరణ

**కరపత్రం ప్రతినిధి హైదరాబాద్, జూలై 25**

భక్తులకు ఆధునిక, పారదర్శక, సులభమైన డిజిటల్ సేవలను అందించాలనే లక్ష్యంతో సికింద్రాబాద్‌లోని పెట్ బషీరాబాద్, ఎన్‌సీఎల్ ఎన్‌క్లేవ్‌లో వెలసిన శ్రీ కల్యాణ వెంకటేశ్వర స్వామి దేవస్థానం అధికారిక వెబ్ పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ వెబ్ పోర్టల్‌ను బీఎస్ఐటీ సాఫ్ట్‌వేర్ సర్వీసెస్ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అభివృద్ధి చేసింది. దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పోర్టల్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. భక్తులకు ఆలయ సేవలను డిజిటల్ వేదిక ద్వారా మరింత సులభంగా అందించాలనే ఉద్దేశంతో ఈ పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు. ఈ




పోర్టల్ ద్వారా దర్శన బుకింగ్, సేవల బుకింగ్, ఆన్‌లైన్ విరాళాలు, ఉత్సవాల వివరాలు, ఆలయ ప్రకటనలు, ఫోటో గ్యాలరీ, భక్తుల లాగిన్, ప్రొఫైల్ నిర్వహణ వంటి పలు సేవలను ఒకే వేదికపై పొందే అవకాశం కల్పించినట్లు వెల్లడించారు. ఈ ప్రాజెక్టును నిర్ణీత సమయంలో నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా పూర్తి చేసిన బీఎస్ఐటీ సాఫ్ట్‌వేర్ సర్వీసెస్ సంస్థను దేవస్థానం కమిటీ సభ్యులు అభినందించారు. ఈ సందర్భంగా బీఎస్ఐటీ సాఫ్ట్‌వేర్ సర్వీసెస్ వ్యవస్థాపకులు భాను చందర్, శారద మాట్లాడుతూ.. ఆధ్యాత్మిక సేవలకు ఆధునిక సాంకేతికతను అనుసంధానం చేయడం తమకు గర్వకారణమని, భక్తులకు మరింత సులభమైన, పారదర్శకమైన డిజిటల్ సేవలను అందించాలనే లక్ష్యంతో ఈ వెబ్ పోర్టల్‌ను అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అభివృద్ధి చేశామని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని దేవాలయాలకు నాణ్యమైన డిజిటల్ పరిష్కారాలను అందించేందుకు తమ సంస్థ కట్టుబడి ఉందని పేర్కొన్నారు. సాఫ్ట్‌వేర్ రంగంలో 11 సంవత్సరాల అనుభవం కలిగిన బీఎస్ఐటీ సాఫ్ట్‌వేర్ సర్వీసెస్, వెబ్ పోర్టల్స్, మొబైల్ అప్లికేషన్లు, ఈ–గవర్నెన్స్ తదితర డిజిటల్ పరిష్కారాల అభివృద్ధిలో విశేష అనుభవంతో వివిధ రంగాలకు సాంకేతిక సేవలను అందిస్తూ విశ్వసనీయ సంస్థగా గుర్తింపు పొందింది.

# ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై వామపక్ష విద్యార్థి సంఘాల హర్షం

**కరపత్రం ప్రతినిధి హనుమకొండ,జూలై 25**




కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా దేశవ్యాప్తంగా విద్యార్థి,యువజన,వామపక్ష విద్యార్థి సంఘాలు సాగించిన ఉద్యమాల విజయమని ఏఐఎఫ్‌డీఎస్,ఏఐఎస్‌బీ,పీడీఎస్‌యూ,ఏఐడీఎస్‌వో హనుమకొండ జిల్లా కమిటీలు పేర్కొన్నాయి. ఈ సందర్భంగా కాకతీయ విశ్వవిద్యాలయం మొదటి గేటు వద్ద స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు నిర్వహించాయి.ఈ సందర్భంగా ఏఐఎస్‌బీ రాష్ట్ర కార్యదర్శి హకీమ్ నవీద్,ఏఐఎఫ్‌డీఎస్ రాష్ట్ర కార్యదర్శి గడ్డం నాగార్జున,పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు బోయినపల్లి అజయ్,ఏఐడీఎస్‌వో జిల్లా కార్యదర్శి కె.వెంకటేష్ మాట్లాడుతూ..నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ,పరీక్షల నిర్వహణలో జరిగిన అవకతవకలకు బాధ్యత వహిస్తూ కేంద్ర మంత్రి రాజీనామా చేయడం విద్యార్థి ఉద్యమాల విజయానికి నిదర్శనమన్నారు.గత నెల రోజులుగా ఢిల్లీలోని జంతర్‌మంతర్‌తో పాటు దేశవ్యాప్తంగా వామపక్ష విద్యార్థి,యువజన సంఘాలు చేపట్టిన నిరసనలు ఫలించాయని తెలిపారు.పర్యావరణవేత్త సోనం వాంగ్‌చుక్‌తో పాటు వివిధ ప్రజా,విద్యార్థి,యువజన సంఘాలు చేపట్టిన ఉద్యమాలు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చాయని పేర్కొన్నారు. మంత్రి రాజీనామాతో సమస్య పూర్తిగా పరిష్కారం కాదని,నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ ఘటనల నేపథ్యంలో మరణించిన 21 మంది విద్యార్థుల కుటుంబాలకు రూ.1కోటి చొప్పున ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు.ఉద్యమాల్లో పాల్గొన్న విద్యార్థులు, యువతపై నమోదు చేసిన కేసులను వెంటనే ఎత్తివేయాలని, ప్రజా ఉద్యమాలపై నల్లచట్టాల ప్రయోగాన్ని నిలిపివేయాలని కోరారు.దేశ విద్యారంగ పరిరక్షణ కోసం సాగిన ఉద్యమానికి మద్దతు తెలిపిన ప్రజలకు,ప్రజాస్వామ్యవాదులకు,ఉద్యమకారులకు వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఐడీఎస్‌వో జిల్లా ఉపాధ్యక్షుడు మధు,పీడీఎస్‌యూ నాయకులు అనిల్,సద్దాం హుస్సేన్,ఏఐఎస్‌బీ నాయకులు తాజుద్దీన్,జలాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఫెర్టిలిటీ వైద్య రంగంలో తెలంగాణ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన ఫెర్టీ9

▪ అంతర్జాతీయ సదస్సుల్లో పరిశోధనలకు విశేష గుర్తింపు.. ఆధునిక చికిత్సల్లో మరో ముందడుగు

**కరపత్రం ప్రతినిధి హనుమకొండ, జూలై 25**

సంతానోత్పత్తి వైద్య రంగంలో తెలంగాణ ప్రతిష్ఠను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లిన సంస్థగా ఫెర్టీ9 మరోసారి తన ప్రత్యేకతను నిరూపించుకుంది. ప్రపంచ ఐవీఎఫ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రపంచ ప్రఖ్యాత వైద్య సదస్సుల్లో ఫెర్టీ9 వైద్య బృందం సమర్పించిన పరిశోధనా పత్రాలకు విశేష ఆదరణ లభించింది. ఆధునిక వైద్య సేవలు, నూతన పరిశోధనలు, సాంకేతిక పరిజ్ఞానాన్ని సమన్వయం చేస్తూ ఫెర్టీ9 అంతర్జాతీయ వేదికపై తెలంగాణకు గర్వకారణంగా నిలిచింది. ఈ ఏడాది యూరోపియన్ సొసైటీ ఆఫ్ హ్యూమన్ రీప్రొడక్షన్ అండ్ ఎంబ్రియాలజీ సదస్సులో నాలుగు పరిశోధనా పత్రాలతో పాటు ఒక ప్రత్యక్ష శాస్త్రీయ ప్రజెంటేషన్‌ను ఫెర్టీ9 నిపుణులు సమర్పించారు. అనంతరం జపాన్‌లోని టోక్యోలో నిర్వహించిన అంతర్జాతీయ సదస్సులో మరో నాలుగు పరిశోధనా పత్రాలు, ఆసియా పసిఫిక్ ఇనిషియేటివ్ ఆన్ రీప్రొడక్షన్ సదస్సులో 11 పరిశోధనా పత్రాలను ప్రవేశపెట్టి అంతర్జాతీయ వైద్య నిపుణుల ప్రశంసలు అందుకున్నారు.

గత ఐదేళ్లుగా చేపట్టిన గర్భధారణకు సహాయక గర్భాశయ గర్భధారణ చికిత్సలపై చేసిన అధ్యయనంలో ప్రస్తుత జీవన విధానం సంతానోత్పత్తిపై చూపుతున్న ప్రభావాన్ని







శాస్త్రీయంగా విశ్లేషించారు. ఆలస్య వివాహాలు, ఉద్యోగ ఒత్తిడి, రాత్రి పూట విధులు, పాలీసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్, పురుషుల్లో వీర్య నాణ్యత తగ్గడం, డీఎన్ఏ దెబ్బతినడం వంటి అంశాలు సంతాన సమస్యలకు ప్రధాన కారణాలుగా గుర్తించినట్లు వెల్లడించారు.

భారతదేశంలో మొత్తం సంతానోత్పత్తి రేటు తగ్గుతున్న నేపథ్యంలో తెలంగాణలో అది 1.8కు, ఆంధ్రప్రదేశ్‌లో 1.7కు చేరడం ఆందోళన కలిగించే అంశమని ఫెర్టీ9 వైద్య నిపుణులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఫెర్టీ9 వరంగల్ డిప్యూటీ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ అనూష కూషణపల్లి మీడియాతో మాట్లాడుతూ.. సంతాన సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ప్రారంభ దశలోనే నిపుణులను సంప్రదిస్తే చికిత్స విజయవంతమయ్యే అవకాశాలు మరింత పెరుగుతాయని తెలిపారు. ప్రపంచ ప్రమాణాలతో కూడిన సాంకేతిక పరికరాలు, వ్యక్తిగత వైద్య సేవలు, అనుభవజ్ఞులైన నిపుణులతో ప్రతి దంపతికి ఉత్తమ చికిత్స అందించడమే తమ లక్ష్యమని చెప్పారు.

ప్రపంచ ఐవీఎఫ్ దినోత్సవం సందర్భంగా ఫెర్టీ9 తన అన్ని కేంద్రాల్లో నీడిల్–రహిత ఐవీఎఫ్ విధానాన్ని ప్రవేశపెట్టింది. దీనివల్ల రోజువారీ ఇంజెక్షన్ల వల్ల కలిగే అసౌకర్యం, భయాందోళనలు తగ్గి రోగులకు మరింత సౌకర్యవంతమైన చికిత్స అందుతుందని వివరించింది.

అంతేకాకుండా కృత్రిమ మేధస్సు ఆధారిత సంతానోత్పత్తి పరిశోధనలపై కూడా సంస్థ ప్రత్యేక దృష్టి సారించింది. గర్భం స్థిరపడకపోవడం, పునరావృత గర్భస్రావాల సమస్యలను తగ్గించడంతో పాటు ఐవీఎఫ్ విజయశాతాన్ని మరింత పెంచేందుకు పరిశోధనలు కొనసాగుతున్నాయని తెలిపింది. త్వరలోనే ఇందుకోసం ప్రత్యేక ఉన్నత ప్రతిభా కేంద్రాన్ని ఏర్పాటు చేసి అత్యాధునిక సేవలను తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు వెల్లడించింది.